# పయనపు దారుల్లో

## యాత్రా సాహిత్యం



పూదోట శౌరీలు

# పయనపు దారుల్లో

రచయిత్రి : పూదోట శౌరీలు

© : పూదోట శౌరీలు

ప్రచురణ : మల్లవరపు వెలువరింతలు, బోధన్

విడుదల : నవంబరు, 2018

ప్రతులు : 500

అట్టమీది బొమ్మ : పినిశెట్టి, హైదరాబాద్

అట్ట & పుటల అలంకరణ : గిరివర్మ, తిరుపతి

వెల : రూ. 100/-

ప్రతులకు : నవోదయ బుక్‌హౌస్, హైదరాబాద్ మరియు
1-2-740, హనుమాన్ మందిరం దగ్గర,
రాకాసిపేట, బోధన్-503 185
నిజామాబాద్ జిల్లా, తెలంగాణ.
ఫోను: 9010153505
email: pudotashowreelu@gmail.com

ముద్రణ : చరిత ఇంప్రెషన్స్, హైదరాబాదు.
ఫోను:27678411, 55295078

# ఆదివాసుల దేవుడు

నేను  కొన్నేళ్ళక్రితం బస్తర్ చరిత్ర, ఛత్తీస్‌ఘడ్ స్కూటర్ యాత్ర అనే పుస్తకాలను చదివాను. బస్తర్ రాజుల చరిత్రను చదువుతున్నపుడు, “I AM PRAVEER, THE GOD OF ADIVASIS” అని తననుతాను ఆదివాసీల దేవుడిగా ప్రకటించుకున్న, రాజా ప్రవీర్‌చంద్ర భంజ్‌దేవ్ పట్ల నా మనసంతా ప్రేమ, పూజ్యభావం నిండిపోయింది. ఆదివాసులకోసం ఆ రాజు తన ప్రాణాన్నే బలివ్వటం బస్తర్ చరిత్రలోనే ఒక గొప్ప అధ్యాయం.

ఆ పుస్తకాలను చదివినప్పటినుండి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని జగదల్‌పూర్‌లో, రాజా ప్రవీర్ నడయాడిన నేలను, రాజ్యపాలన సాగించిన కోటను, ప్రాణాలర్పించిన ఆ పవిత్రభూమిని ఒకసారి చూడాలనీ, అతని పదముద్రలున్న ఆ భూమిని  తాకి, అతని చిత్రపటానికి నివాళి అర్పించాలనీ నాలో రోజురోజుకీ కోరిక పెరిగిపోతూ వుండేది. నేనొక్కదాన్నే కాదు, మా మిత్రులకూ ఆ రాజు చరిత్రను చెప్పి వారినీ బయలుదేరదీశాను.

బోధన్‌నుండి నేనూ మావారు, ఖదీర్, సావిత్రి, రాము, లక్ష్మి, బాపట్లనుండి లాయర్ భాస్కర్, శైలజ,  హొసూరునుండి రమేశ్, ఆనంద్, బసవరాజు, మురళి ఇదీ మాజట్టు. అందరం ఆదివారం పొద్దున ఆరుగంటలకు విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో కలుసుకున్నాము. దసరా సెలవులు కావటంతో అప్పటికే కిరండోల్ పాసింజర్ జనంతో  నిండిపోయుంది. మేము తంటాలుపడి కూర్చోటానికి కాస్త తావు సంపాదించేసరికి తలప్రాణం తోకకొచ్చింది.

రైలు బయలుదేరింది. అందమైన కొండలు, లోయలు, చీకటి గుహల్ని దాటుతూ బొర్రాస్టేషన్‌కు చేరేసరికి సగం రైలు ఖాళీ అయింది. అరకుకు చేరేసరికి దాదాపు ఖాళీ అయిపోయి, జగదల్పూర్‌కు వెళ్ళే యాత్రికులు,కొందరు ఆదివాసులు మాత్రమే మిగిలారు.

# పెద్దగుట్ట వరాలపుట్ట

అవి మాఘమాసం పౌర్ణమికి ముందురోజులు. మా స్నేహితులు గంగాధరన్న, రాజమణి దంపతులు ఈ మాఘమాసంలోనే వాళ్ళకొడుకు రాజుకి పెళ్ళి పెట్టుకున్నారు. ముందుగా మొక్కుకున్న ప్రకారం బడాపహాడ్ (పెద్దగుట్ట అని తెలుగులో అంటారు)లోని బాబాషాదుల్లాకి కందూర్ (దర్గాకి మేకలు బలిచ్చి భోజనాలు పెట్టటం) చేయాలనుకున్నారు. ఆదివారం కందూర్. ముందురోజు రాత్రి నిద్ర చేయాలి కాబట్టి, శనివారం సాయంత్రమే ట్రాక్టర్‌లో వంటసామాను, కూరగాయలు, ఉప్పుపప్పులు, రెండుమేకలు, బంధుమిత్రులతో సహ, బోధన్‌కు 30కి.మీ.దూరంలో వుండే జలాల్‌పూర్‌లోని పెద్దగుట్టకు బయలుదేరారు. నేను, మావారు, ఇంకా కొంతమంది బంధుమిత్రులు కార్‌లలో, బైక్‌ల మీద వారిననుసరించాము.

రాత్రంతా కబుర్లు, నవ్వులు, పాటలు, మాటలతో జాగరణ. నేను మాత్రం అప్పుడప్పుడు ఆ నవ్వులతో జతకలుస్తూ, వెన్నెల్లో అడవిలో అందాలొలుకుతున్న ఆ బాబాకొండనే చూస్తూ, గాలికి తెరలుతెరలుగా వస్తున్న అడవిపూల పరిమళాలను పీలుస్తూ నిద్రలోకొరిగాను.

కాస్త కునుకు తీశానో లేదో మళ్ళీ సందడి మొదలైంది. స్నానాదికాలు ముగించుకున్న ఆడవాళ్ళు పొయ్యిలు ముట్టించి బాబాకి ఇష్టమైన నైవేద్యం మలీదముద్దలు (కాల్చిన గోధుమరొట్టెలను ముక్కలు చేసి పిసికి, బెల్లంపాకం పోసి ముద్దలు కడతారు) పసుపు అన్నం తయారుచేయటంలో మునిగిపోయారు. గంగాధరన్న, మావారు, ఇంకా కొంతమంది మగవాళ్ళు మేకల్ని రామన్నలొంకకు తోలుకెళ్ళి జుదా చేయించి, కోయించే పనిలో వున్నారు. తూర్పు తెలతెలవారుతోంది. అడవిలోని పక్షులు రెక్కల్ని టపటపలాడిస్తూ మేలుకొలుపులు పాడుతున్నాయి. నేను కళ్ళు మూసుకుని వాటి కూతల్ని వింటూ బాబా చరిత్రను మననం చేసుకోసాగాను.

# అడివమ్మ బుగ్గమీది అందమైన చొట్ట

సాగర్-శ్రీశైలం లాంచీ ప్రయాణం ముగించుకున్న తర్వాతిరోజు. గురువారం పొద్దున్నే లేచి ముందుగా మల్లికార్జున-భ్రమరాంబలను దర్శించుకున్నాము. అయ్యప్పస్వామి మాలధారులతోనూ భక్తులతోనూ గుడి రద్దీగా వుంది. టిఫిన్ చేసి పాతాళగంగకు వెళ్ళే రోప్‌వే దగ్గరకు చేరాము. అక్కమహాదేవి గుహలకు టిక్కెట్లు తీసుకున్నాము. ఒక్కొక్కరికి 380 రూ. రోప్వేలో పాతాళగంగకు చేరుకుని, అక్కడ నుండి అక్కమహాదేవి గుహలకు వెళ్ళే లాంచీని ఎక్కాము. ఈ లాంచీ ఒక్క ట్రిప్ మాత్రమే వుంటుంది. సందర్శకులను తీసుకుని వెళ్ళి,తిరిగి తీసుకొస్తారు. మరో ట్రిప్ వుండదు. అందరూ చేరుకోగానే పొద్దున 10 గంటలకు జై అక్కమహాదేవికి అంటూ డ్రైవరు లాంచీనీ నడపటం మొదలుపెట్టాడు. పాతాళగంగ నుండి 10 కి.మీ దూరంలో ఈ గుహలున్నాయి. దారిపొడుగునా పలుగురాళ్ల కొండలు, చేపలు పట్టే పల్లెకారులు, చెంచుల ఆవాసాలు, నీటికొంగలు, నీటిపక్షులు, కనువిందు చేస్తూనే వున్నాయి.యాత్రికులు మౌనంగా ప్రకృతిని పరిశీలించటంలో మునిగిపోయారు.

దూరంగా అక్కమహాదేవి గుహలు కనిపిస్తున్నాయి. లాంచీ గైడ్ శంకర్, అక్కమహాదేవి కథను, గుహల విశిష్టతను చెబుతున్నాడు. మహాదేవి కర్నాటకలోని ఉరుతారి అనే వూర్లో శివభక్తులైన తల్లిదండ్రులకు పుట్టింది. ఆమెను వాళ్ళు పార్వతీదేవి రూపంగా భావించి అపురూపంగా పెంచుకున్నారు. మహాదేవి చిన్నప్పటినుండే శివపూజలు చేస్తుండేది. అందాలరాశి అయిన మహాదేవి యవ్వనవతియై రూప లావణ్యాలతో మెరిసిపోతూ వుండేది.

ఆ రాజ్య పాలకుడైన కౌశికుడు తన రాజ్యంలో పర్యటిస్తూ ఉరుతారి గ్రామానికి వచ్చాడు. అక్కడ మహాదేవిని చూశాడు. ఆమె అందానికి ముగ్దుడై ఎలాగైనా ఆమెను పెళ్ళి చేసుకోవాలనుకున్నాడు. మహాదేవి తాను శివుణ్ణే భర్తగా తలచి పూజిస్తున్నానని

# వెన్నెల్లో మన్యంకొండలు

కాకినాడ నుండి క్రియ జగన్‌గారు ఎప్పటినుండో పిల్లలపండుగను చూడడానికి రమ్మని పిలుస్తున్నారు. వెళ్ళటానికి ఇప్పటికి వీలయింది. నేనూ మావారూ, మిత్రులు భాస్కరరావు, శైలజ దంపతులు కలిసి కాకినాడకు వెళ్ళాం. పిల్లలపండుగను బాగా ఆస్వాదించాం. రెండురోజుల తరువాత అక్కడినుండి పొద్దున్నే మా మన్యం పయనం మొదలైంది.

కృష్ణదేవిపేట సంతను చూసి నర్సీపట్నం చేరేసరికి మధ్యానం రెండుగంటలైంది. హెూటల్లో భోజనం చేసి, లంబసింగి వైపుగా బయలుదేరాము. ఒత్తైన అడవులు, ఎత్తైన కొండలు, లోతైన లోయల్ని దాటుతూ కళ్ళని అడవికి అప్పగించి, అటవీ అందాలను చూస్తూ సాయంత్రం ఐదు గంటలకు లంబసింగికి చేరాము. నవంబర్-డిసెంబర్ నెలలలో 0 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే ప్రాంతం లంబసింగి. కానీ మేము వెళ్ళినపుడు పెద్దగా చలి లేదు.

లంబసింగిలో చాయ్ గురుబీబీ వారి హెర్బల్ టీ రుచి చూశాము. అనేక రుచుల్లో ఈ కంపెనీ టీ దొరుకుతుంది. ఇవి అమెరికాలో వుండే నా శిష్యుడు రామన్ మాదల వారి వుత్పత్తులు. అరకు నుండి లంబసింగి వరకు సేద్యం చేస్తున్న కాఫీ ఆకులను, కొన్ని ఆయుర్వేద, సుగంధపు ఆకులను సేకరించి తయారు చేస్తున్న హెర్బల్ టీ వుత్పత్తులు. లంబసింగినుండి ఇంకా ముందుకు వెళ్ళి తాజంగి రిజర్వాయర్‌ను చూశాము. అక్కడనుండి వెనక్కి వచ్చి చింతపల్లి వైపుగా ప్రయాణం మొదలుపెట్టాము. సమయం ఆరు గంటలైంది. సూర్యుడు పూర్తిగా కొండల్లోకి దిగిపోతున్నాడు. అడవుల్లో పగలంతా తిరిగి మేసిన పగటిపక్షులు తమ బొజ్జలు నింపుకుని, అడవినీ అందులోని ఆహారాన్నీ రాత్రిపక్షులకు వదిలిపెట్టి గూళ్ళకు వెళ్తున్నాయి. దట్టమైన అడవులు, కొండలు, లోయల్ని దాటుకుంటూ మా కారు వెళ్తోంది. రాత్రి ఎనిమిది గంటల వుతోంది. ఎవరో తరుముతున్నట్లుగా మోటార్‌సైకిల్స్ వేగంగా వెళ్లిపోతున్నాయి. చింతపల్లినుండి గూడెంకొత్తవీధి వైపుగా

# చల్లని కుటీరం చక్కని ఆరోగ్యం

మా ఇల్లు, తమిళనాడు ఆంధ్రల నుండి వచ్చిన తెలుగు రచయితలతో, బంధు మిత్రులతో కొత్తసందడిని సంతరించుకుంది. గుమ్మాలకు కట్టిన తోరణాలతో, కొత్త అలంకరణతో ఇల్లు కళకళలాడుతూ వుంది. రకరకాల వంటల,పిండివంటల వాసనలు అందరికీ నోరూరిస్తున్నాయి. ఈ సందడంతా ఎందుకంటే నేను రాసిన సిలువగుడి కతలు పుస్తక విడుదల సభ. అందుకని దూరాన వుండే తమిళనాడు, ఆంధ్ర మిత్రులు ఒకరోజు ముందుగానే వచ్చారు. మా జిల్లాకే గర్వకారణమైన ప్రకృతి ఆశ్రమం చూపించటానికి వీరందరినీ తీసుకెళ్ళాను. వీరందరూ ఈ ఆశ్రమం గురించి టీవీలో వచ్చే మంతెన సత్యనారాయణ రాజుగారి ప్రోగ్రాం ద్వారా, మిత్రుల ద్వారా ముందే తెలుసుకుని వున్నారు. చూడాలని కుతూహలపడుతున్నారు.

పొద్దున్నే తొమ్మిది గంటలకల్లా కాఫీ టిఫిన్ ముగించుకున్నాము. మాకు 12కి.మీ దూరంలో వుండే అక్బర్‌నగర్‌లోని సంస్కార్ ప్రకృతి ఆశ్రమానికి బయలుదేరాము. పేరుకు తగ్గట్టు ఈ ఆశ్రమం ప్రకృతి ఒడిలోనే వుంది. నిజామాబాద్ జిల్లా, వర్ని మండలం, అక్బర్‌నగర్ గ్రామంలో బస్టాండ్‌కు కూతవేటు దూరంలో వుంది. ఒక చిన్నికొండ పాదాల కింద, దట్టంగా పెరిగిన చెట్ల మధ్య ఒక ఋష్యాశ్రమం లాగా ఉంటుంది.

మేము వెళ్ళేసరికి ఆశ్రమంలోని రోగులు కొందరు  చికిత్స తీసుకుంటున్నారు. చికిత్స పూర్తి అయినవారు అక్కడున్న ఉయ్యాళ్ళలో వూగుతూ సేద తీరుతున్నారు. కొందరు షటిల్ ఆడుతున్నారు. ఇంకొందరు యువతీయువకులు ఆశ్రమంలోని దారులవెంట చెమటలు కక్కేటట్లు పరుగెత్తుతున్నారు.దారికిరుపక్కలా వున్న పూలచెట్లు వాళ్ళకి తమ ఆకుల విసనకర్రలతో గాలి వీస్తున్నాయి. పెద్దపెద్ద చెట్లు వాళ్ళకు గొడుగులు పడుతున్నాయి.

ఇక్కడ స్థూలకాయులైన యువతీయువకులు ఎక్కువగానే కనిపించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేసే వీళ్ళకు శారీరకశ్రమ తక్కువ. ఒత్తిడి, మానసికశ్రమ ఎక్కువ.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Payanapu+Darullo**

* * *